# అంతా శివమయం..

- భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

న్యూ పటేల్ నగర్ శ్రీ రామలింగేశ్వరుని ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

శివాలయంలో పూజలు చేస్తున్న అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్



ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన మహా శివరాత్రి పూజల్లో పాల్గొన్న బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు



కాశీబుగ్గ దేవాలయంలో పూజలు నిర్వహించిన దేవాలయ సేవా సమితి సభ్యులు కాశీబుగ్గ బాబన్న, విజయ్ తదితరులు

గన్‌ఫౌండ్రి శివాలయంలో పూజల్లో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు సంతోష్‌గుప్తా

కాచిగూడ నెహ్రూనగర్ శివాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు

అంబర్‌పేట/ గోల్నాక , ఫిబ్రవరి 26: మహాశివరాత్రిని పురస్కరించుకొని బుధవారం అంబర్‌పేటలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో మారుమోగాయి. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల పరిధిలో గల శివాలయాలు, రామాలయాలు శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు చేశారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు కాచిగూడలోని నెహ్రూనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించారు.

**అబిడ్స్ :** మహాశివరాత్రిని పురస్కరించుకుని హిందూ వంశ్ ఆధ్వర్యంలో రహీంపురలోని బాబా గోవింద్ దాస్ మాట్‌లో రుద్ర హోమం, 108 జంటలతో మహారుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దీపక్ కోలా – హిందూ వంశ్ అధ్యక్షుడు, సోమరాజ్ సింగ్, మోహన్ గౌడ్, సిద్దార్థ్, నరహరి , ఆదిత్య గోయెల్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ ఇప్పటికీ 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దని నిర్వాహకులు సోమరాజ్ సింగ్ తెలిపారు.

రహీం పురాలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ దంపతులు

శివబాగ్ శివాలయానికి వెండి కిరీటం తీసుకువెళ్తున్న తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**శివబాగ్ శివలింగానికి వెండి కిరీటం బహూకరణ..**

శివరాత్రి సందర్భంగా శివలింగానికి తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ వెండి కిరీటాన్ని బహుకరించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గుడిమల్కాపూర్ లోని శివబాగ్ మహా శివాలయాన్ని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కుటుంబ సమేతంగా సందర్శించారు. 400 ఏళ్ల చారిత్రక శివబాగ్ శివాలయ శివలింగానికి చైర్మన్ మెట్టు సాయికుమార్ ఒక కిలో వెండి కిరీటాన్ని బహూకరించారు. శివ మంత్రాల మధ్య శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రఘు గౌడ్, ప్రవీణ్ గౌడ్, చారి, మహేశ్‌నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధి గొరిగే శ్రీనివాస్ తదితరులు మెట్టు సాయికుమార్ కు స్వాగతం పలికారు.

కాచిగూడ : మహాశివరాత్రి సందర్భంగా బర్కత్‌పురాలో జరిగిన మహా రుద్రాభిషేకం, స్వర్ణ లింగ, పాదరసలింగ, అభిషేకంలో రజిత పుష్ప అష్టోత్తర పూజా కార్యక్రమం నిర్వహించా రు. ఈ పూజల్లో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, న్యాయవాది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

**మెహిదీపట్నం :** శివరాత్రిని పురస్కరించుకొని గోల్కొండ మొహల్లాగంజ్‌లో ఉన్న హనుమాన్ ఆలయంలో భక్తులు పూజలు చేశారు. గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు సాయిబాబా చారి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

పూజల్లో పాల్గొన్న భక్తులు

## దేశం కోసం జీవితాన్ని త్యాగంచేసిన వ్యక్తి వీర్ సావర్కర్

వీర్ సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 26: దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి వీర్ సావర్కర్ అని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. కాచిగూడ కార్పొరేటర్ ఆధ్వర్యంలో వీర్ సావర్కర్ 59 వ వర్ధంతి ని బుధవారం కాచిగూడ ఎక్స్‌రోడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి కార్పొరేటర్ ఉమాయాదవ్‌తో కలిసి సావర్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమేశ్ యాదవ్, సుభాష్, షేర్‌సాగర్, అరవింద్, నర్సింగ్‌యాదయ్, బీమ్‌రాజ్, సంతోష్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట ఫ్లైఓవర్ పై నుంచి రాకపోకలు ప్రారంభం

అంబర్‌పేట ఫ్లైఓవర్ పైనుంచి వెళ్తున్న వాహనాలు

అంబర్ పేట, ఫిబ్రవరి 26: అంబర్ పేట ఫ్లైఓవర్ నుంచి ఎట్టకేలకు రాకపోకలు మొదలయ్యాయి. మంగళవారం కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఆరు సంవత్సరాలుగా నానుతూ వస్తు న్న ఈ ఫ్లైఓవర్ పనులు చివరి దశకు వచ్చాయి. పైవంతెన పనులు పూర్తికాగా కింద పనులు ఇంకా మిగి లి ఉన్నాయి. కింద పను లు చేయడానికి ట్రాఫిక్ రద్దీ ఉండడంతో మొదట పైనుంచి రాకపోకలు అనుతించాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. శివరాత్రి నుంచి ఫ్లై ఓవర్ పై రాకపోకలకు అనుమతించారు. అయితే మొదటి రోజు కొందరు వాహనదారులు కన్ఫ్యూజ్ అయ్యారు.

## లంగర్ హౌస్ చెరువు ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే

ప్రమాద ఘటన వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహి దీపట్నం ఫిబ్రవరి 26: గుర్రపు డెక్కను తీయడానికి చెరువులోకి దిగిన ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన తెలుసుకున్న కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృత దేహాలను చెరువులో నుంచి తీయడానికి పోలీసులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మృతి చెందిన కరీం సాహిల్ ల కుటుంబ సభ్యులను సంఘటన స్థలంలో పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. గుర్రపు డెక్కను చెరువులో నుంచి తీయడాని కి యంత్రాలు వాడి పని పూర్తి చేయాలని ఎంత చెప్పినా అధికారులు వినకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు . మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.

## కొలకలూరి పురస్కారాలు ప్రదానం

పురస్కారాలు అందుకున్న వారితో అతిథులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 26: తెలుగు సాహిత్య రంగంలో విశేష సేవలందిస్తున్న వారి ప్రతిభను గుర్తించి కొలకలూరి పురస్కారాలు అందుకున్న వారు మరింతగా రాణించేందుకు పురస్కారాలు దోహదపడతాయని వక్తలు ప్రశంసించారు. నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనవర్సిటీ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం జ్యోతిగ్రంథమాల ఆధ్వర్యంలో కొలకలూరి సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పురస్కారాలను ప్రదానం చేశారు. కొలకలూరి భాగీరథీ కవితా పురస్కారాన్ని ఒక కప్పు ఛాయ్ సందేశాత్మక కావ్యాన్ని రచించిన జూకంటి జగన్నాథం, కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారాన్ని స్కర్గాదపి గరీయసీ నాటక రచయిత డాక్టర్ టేకుమళ్ల వెంకటప్పమ్మ, కొలకలూరి రామప్ప పరిశోధన పురస్కారం చిందోళ్ల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం పరిశోధక రచయిత డాక్టర్ గడ్డం మోహనరావుకు ప్రదానం చేశారు. పరిశోధన పురస్కారాలను డాక్టర్ పి. వాసు, డాక్టర్ ఎ. అనూరాధ, ఎం. సుబ్బరాజులకు ప్రదానం చేశారు. సాహితీరంగానికి కొలకలూరి కుటుంబం చేస్తున్న కృషిని వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ తన నేపథ్యాన్ని ఈ సందర్భంగా సభికులకు వివరించి స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి సుమకిరణ్, కొలకలూరి అనితా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్‌సింగ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి. – అబిడ్స్, ఫిబ్రవరి 26

## గ్లోబల్ సోలిటరీ స్కూల్ అల్యూమిని కార్యక్రమం

బండ్లగూడ ఫిబ్రవరి 26లంగర్ హౌస్ సమీపంలోని అత్తాపూర్‌లో ఉన్న గ్లోబల్ సోనిటరీ స్కూల్‌లో అల్యూమినీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన డాన్సులు అందరినీ అలరించాయి.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 26

## ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కు చెల్లించ వలసిన రూ.4,500 కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ నాయకుల ఆధ్వర్యంలో నింబోలి అడ్డ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా రాజేందర్ పటేల్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు గత మూడేండ్ల నుంచి ఫీజులు చెల్లించడం లేదని, బకాయిలు చెల్లించక పోవడంతో కళాశాలల యాజమానులు విద్యార్థుల కోర్సులు పూర్తయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ముత్యాలరావు, ప్రశాంత్ నేమ్ కార్, సత్యపాల్ సింగ్, భాస్కర్, ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 26: విద్యాసంస్థల పనితీరును– నాణ్యతా ప్రమాణాలను అంచనా వేసి గుర్తింపును ఇచ్చేందుకు యూజీసీ – న్యాక్ బృందం సభ్యులు రెండు రోజుల పాటు నిజాం కళాశాలను సందర్శించారు. ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన న్యాక్ ( నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ) సభ్యులు నిజాం కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయంతో పాటు ప్లేస్‌మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఈఓసీ, పరీక్షల విభాగం, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, క్రీడా విభాగం మొదలైన వాటితో పాటు సోషల్ సైన్సు , కామర్స్ , సైన్స్, మేనేజ్మెంట్ లకు సంబంధించిన వివిధ డిపార్ట్‌మెంట్‌లను న్యాక్ బృందం సభ్యులు పరిశీలించారని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రాజశేఖర్ తెలిపారు. అనేక అంశాలపై న్యాక్ బృందం సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరించినట్లు తెలిపారు. చారిత్రక నిజాం కళాశాల ప్రగతి ప్రస్తానాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు సూచనలు సలహాలు చేసి సహకరించిన ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ లావణ్య, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉపేందర్‌లకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపా రు.

## శిల్పారామంలో శివరాత్రి ఉత్సవాలు

కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సిద్ధ నాట్య కళా సమితి ఆధ్వర్యంలో 'నాట్య అంజలి' ఉత్సవాన్ని నిర్వహించారు. సుందరి రవి చంద్ర, డాక్టర్ పేరిణి కుమార్, హైమావతి, జయ కవి, శిరీష, బాలాజీ, శ్రీవల్లి రావు, నివేదిత, శృతికిరణ్ శిష్య బృందాలు లింగాష్టకం, శివస్తుతి, శంభో, రవాణా కృత శివ తాండవం, శంకర గిరిజ పతి, గంగాధరవర, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శిం చారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషుబాబు, నాట్య మయూరి డాక్టర్ సత్య ప్రియాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి గురువులు, కళాకారులను అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల కోసం పని చేయాలి

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల కోసం పని చేయాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్‌ఆనంద్ కుమార్‌గౌడ్ బుధవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– మెహిదీపట్నం

## వెంకటాద్రి రైల్లో దొంగతనం

కాచిగూడ, ఫిబ్రవరి 26: వెంకటాద్రి రైల్లో ప్రయాణికుని బంగారు ఆభరణాలు దొంగలించారు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్రంగూడకు చెందిన లోకేశ్వరాచారి (39) తిరుపతి– వెంకటాద్రి రైలులో కాచిగూడకు వస్తుండగా అలంపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో భార్య శశిరేఖ బ్యాగు చూసుకొనగా అందు లో ఉన్న 23 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. బుధవారం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

# ఆస్తి పన్ను వసూళ్లు వేగిరం

- నోటీసులకు స్పందించని వారి ఆస్తుల జప్తునకు అధికారులు చర్యలు

జీహెచ్ఎంసీ భవనం, అబిడ్స్

అబిడ్స్, ఫిబ్రవరి 26: జీహెచ్ఎంసీ సర్కిల్–14 కార్యాలయం పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లను అధికారులు వేగిరం చేశారు. ఆస్తి పన్ను చెల్లింపునకు మార్చి 31వ తేదీ గడువు తేదీ కావడంతో అధికారులు అంతలోపు పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఆస్తి పన్ను పెండింగ్‌లో ఉన్న వారికి ఇప్పటికే డిమాండ్ నోటీసులు జారీ చేశారు. బకాయిలు చెల్లించేందుకు ముందుకు రాని వారి ఆస్తుల జప్తునకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు అన్ని ప్రాంతాల నుంచి ఆస్తి పన్ను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ విభాగాలకు చెందిన అధికారులను ఆస్తి పన్ను వసూలు కోసం రంగంలోకి దింపారు. ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు, బిల్ కలెక్టర్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు ఆస్తి పన్ను వసూలులో నిమగ్నమై ఉన్నారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య నేతృత్వంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌ల ఆధ్వర్యంలో ఆస్తి పన్ను వసూలు వేగిరం అవుతోంది. ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రచారం చేసి ఆస్తి పన్నును వసూలుకు ప్రత్యేకంగా పాటు పడుతున్నారు. సర్కిల్ కార్యాలయంలో 77,825 భవనాలు ఉండగా అందులో ఇప్పటి వరకు ఆస్తి పన్ను బకాయి పడిన వారు 38,475 భవన యజమానులు ఉన్నట్లు డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య తెలిపారు. గత సంవత్సరంలో దాదాపు రూ.90 కోట్ల ఆస్తి పన్ను వసూలు కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అదే స్థాయిలో ఆస్తి పన్ను వసూలు చేయాలని అధికారులు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు రూ. 50 కోట్ల ఆస్తి పన్ను వసూలు కాగా మిగిలిన రూ.40 కోట్ల టార్గెట్ ఆస్తి పన్ను వసూలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆస్తి పన్ను బకాయి పడిన అందరి నుంచి ఆస్తి పన్ను వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.

**ఇప్పటి వరకు రూ. 50 కోట్ల ఆస్తి పన్ను వసూలు..**

మార్చి నెలలో ఆస్తి పన్ను చెల్లింపునకు గడువు తేదీ కావడంతో జీహెచ్ఎంసీ సర్కిల్–14 కార్యాలయం పరిధిలో ఫిబ్రవరి 24వ తేదీ వరకు దాదాపు రూ. 50 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. మిగిలిన ఆస్తి పన్నును వసూలు చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జీహెచ్ఎంసీ డీసీ దుబ్బాక లావణ్య ఆధ్వర్యంలో ఏఎంసీలు వినయ్ కపూర్, బ్రహ్మచారి ఆస్తి పన్నును వసూలు చేసేందుకు పాటు పడుతున్నారు.

**ఆస్తి పన్ను వసూళ్లపై జోనల్ కమిషనర్ సమీక్ష ...**

ఆస్తి పన్ను వసూలును వేగిరం చేసేందుకు గాను జీహెచ్ఎంసీ సెంట్రల్ జోన్ జోనల్ కమిషనర్ తరచూ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. సమీక్ష నిర్వహించి ఆస్తి పన్ను వసూలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఆస్తి పన్ను చెల్లింపునకు ఇంకా నెల రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. అంతే కాకుండా అన్ని విభాగాల అధికారులు రంగంలోకి దిగి బకాయి పడిన ఆస్తి పన్ను మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## మహిళ అదృశం

కొండాపూర్, ఫిబ్రవరి 26 : ఓల్డేజ్ హోం నుంచి బయటికెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన చందానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్, దోమ మండలం కొత్తపల్లికి చెందిన మున్నూరు నరసింహులు తన తల్లి సుజాత (65)ను చందానగర్‌లోని అమ్మానాన్న ఓల్డేజ్ హోంలో ఉంచారు. ఆమె మంగళవారం తన కొడుకు ఇంటికి వెళ్తున్నానంటూ బయటకు వెళ్లింది. నిర్వాహకులు నరసింహులుకు ఫోన్ చేసి విషయం చెప్పారు. సుజాత తన ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులోఉన్నది.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 26: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు మెహదీపట్నం ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం12:30 వరకు**

నీరజా కాలనీ, మహబూబ్ గార్డెన్, చాబ్రా ఎంక్లేవ్, గ్రామర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

**ఉదయం 11 నుంచి 2:30 గంటల వరకు**

బాలాజీనగర్ సత్యనారాయణ నగర్ కాలనీ, క్రిస్టల్ గార్డెన్, గుడిమల్కాపూర్, హీ రానగర్, సాయి నగర్, కె. ఆర్ కె.ఎమ్ గార్డెన్ శివ బాగ్, మహేష్ నగర్ రూప్ గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

**మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు**

సూర్యనగర్ బాల్‌రెడ్డినగర్ విరాసత్ నగర్, ఓవైసీ కాలనీ, అక్బర్ పుర, ఎండీ లైన్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.